పారిశుధ్య కార్మికుల అటెండెన్సు సమయాన్ని మార్చండి

కాప్రా, మార్చి 22: రోజు,రోజుకు ఎండలు తీవ్రమవుతున్నాయని, జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు ఇప్పటి వరకు మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటలవరకు ఉన్న అటెండెన్సు సమయాన్ని మధ్యాహ్నం 12 గంటల నుంచి 1గంటల వరకు మార్చాలని కోరుతూ కాప్రాసర్కిల్ జీహెచ్ఎంసీ పారిశుధ్యవిభాగం టీఆర్ఎస్కేవీ అధ్యక్షుడు కూర్మన్న జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్రోస్‌కు, ఎల్బీనగర్ ఇన్చార్జి జోనల్ కమిషనర్ ముకుందరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నేరేడ్‌మెట్, మార్చి 22: గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ ధోభీఘాట్‌లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి పోలీసులకు, డీసీ రాజుకు గురువారం ఫిర్యాదు చేసిన విషయం విధితమే. గుర్తు తెలియని దుండగులను గుర్తించి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

సికింద్రాబాద్,మార్చి22: ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ సూచించారు. శుక్రవారం వరల్డ్ వాటర్ డే ప్రోగ్రాం సందర్భంగా ఆయన జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ కార్యాలయంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై సిబ్బందితో అవగాహన కల్పించారు.

విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

చర్లపల్లి, మార్చి 22 : పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు శాస్త్రీయ విద్యా ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనం ఆవరణలో ఏఎస్‌రావునగర్ డాక్టర్ హోమిజే బాబా, డాక్టర్ విక్రమ్ సారాబాయి సైంటిఫిక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యా ప్రయోజనాలు, నిధులు సమకూర్చడం హర్షణీయమని, ట్రస్ట్ కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ట్రస్ట్ ప్రతినిధులు సిద్ధార్థ్, సోమరాజు, గణేశ్‌రావు, నాగేశ్వర్‌రావులతో పాటు సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు, ఏఎస్‌రావునగర్ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి...

నియోజకవర్గ పరిధిలో అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ జామా మసీద్ ఏ మహ్మదీయాలో లయన్ మహ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రంజాన్ సందర్భంగా మసీద్‌ల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నామని, రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం మసీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్ రెడ్డి, కుమార్‌స్వామి, నాయకులు రహీం, రాజిరెడ్డి, కరీం, బాషా, అబ్దుల్‌ఘనీ, బషీర్, హఫీజ్, మహ్మద్ ఇక్బాల్, నాజుద్దీన్, ఖాన్, గౌసుద్దీన్, కాలనీ అధ్యక్షుడు తిలక్, కార్యదర్శి సోమయ్యచారి, రాజమల్లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నాగన్న, రాజు, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలు పరిష్కరిస్తా..

ఉప్పల్, మార్చి 22 : కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని లక్ష్మీనారాయణకాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతామన్నారు. త్వరలోనే పనులు చేపట్టేలా చూస్తామని పేర్కొన్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి, తగిన పరిష్కార మార్గాలను చేపడుతామన్నారు. ప్రణాళికతో ముందుకుసాగుతూ, పనులు పూర్తిచేసేలా చూస్తామన్నారు. ప్రజల ఇబ్బందులను తనదృష్టికి తీసుకువస్తే తగిన పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. కాలనీలో ప్రధాన సమస్యలైన మురుగునీటి సమస్యపై దృష్టిసారిస్తామన్నారు. నియోజకవర్గంలోని కాలనీలలో పర్యటిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటామన్నారు.

కాలనీవాసులతో కలిసి పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఆదిలక్ష్మి

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

శామీర్‌పేట, మార్చి 22 : సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం లాభసాటి అని రైతు శిక్షణ కేంద్రం రాజేంద్రనగర్ ఏడీఏ ఆదిలక్ష్మి అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని రైతు వేదికలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువుల ఉపయోగంతో భూమి సారవంతం కోల్పోతుందని దిగిబడి తగ్గుతుందన్నారు. సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడంతో తక్కువ ఖర్చుతో పాటు కలుషితం లేని ఆహారంతో పాటు భూమి సారవంతాన్ని కాపాడుకోవచ్చునన్నారు. గోమత పేద, మూత్ర అద్భుతాలను సృష్టించవచ్చునని తెలిపారు. మన చుట్టు ఉన్న చెట్లు, ఆకులతో కషాయాలు తయారు చేసి పంటలను భూమిని కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గంగాల రవీయాదవ్, ఎస్ఎస్ఈఎస్ క్లర్క్ విజయ్‌కుమార్, రైతులు జగన్‌మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కుంట మల్లేశ్, భిక్షపతి, మల్లేశ్, వీరయ్యగౌడ్, కొండల్‌రెడ్డి, కిట్టురెడ్డి, కొంగ నాగులు, కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, కృష్ణ, మల్లేశ్‌యాదవ్, రాంరెడ్డి, పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

మన్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

ఉప్పల్, మార్చి 22 : నాచారం మున్నూరుకాపు సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సంఘం సలహాదారులు మీసాల చంద్రయ్య, జల్లి భూపాల్, శ్రీహరి, తోట ముత్యాలు, కుల సభ్యుల ఆధ్వర్యంలో సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పాదం వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా కొలగాని నర్సింహ, ననువాల శ్రీనివాస్, రాజిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి ఆలూరి మహేందర్, కార్యదర్శులుగా దర్శనాల వెంకటేశ్వర్లు, ఆరాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మూల వెంకటేశ్, ఆలూరి శ్రీనివాస్, సంపత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా శ్రీకాంత్, రేవంత్, అనిల్‌కుమార్, సదానందం, శ్రీనివాస్, నారాయణలను ఎన్నుకున్నారు. పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి

మేడ్చల్, మార్చి 22 : విద్యార్థులు క్రమశిక్షణతో అక్షర 2కే 24 ని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామిరెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో రెండు రోజుల సాంకేతిక సాంస్కృతిక సంబురం అక్షర 2కే 24 ముగింపు సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. స్టూడెంట్ హాస్ గాట్ టాలెంట్ కార్యక్రమాన్ని విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందన్నారు. కళాశాల మీడియా ప్రతినిధులు అమరవీరా, కల్యాణ్ భారత్, ప్రకాశ్ జై, మౌనిక చౌదరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మనీశ్ గిలాడా, సమన్వయకర్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ పిల్లా శ్రీనివాస్, డాక్టర్ వసంతకుమార్, డాక్టర్ మోహన్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బహుమతి అందుకున్న విజేత జట్టు

మేడ్చల్, మార్చి 22 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ డే ను రోజమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఆటల పోటీల పేరుతో రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ ఐటీ కళాశాల అధినేత, నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్, సెయింట్ మార్టిన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా మానసిక వికాసం పెరుగుతుందని ఏ ఆటలో అయిన సాధన ద్వారా విజయం సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. స్విమ్మింగ్, సైక్లింగ్ అనుభవాలను విద్యార్థులకు వివరించి విద్యార్థులు ఏ అకడమిక్ సర్టిఫికెట్‌తో పాటు స్పోర్ట్స్ సర్టిఫికెట్ కూడా ఉండాలన్నారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్లో హైదరాబాద్‌లోని ప్రతి కాలేజీ పాల్గొందని వచ్చే సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బాల్‌రెడ్డి, కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజారెడ్డి, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, పీఆర్‌వో రవి సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ పీజేవీ రత్నకుమార్, సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్బీ నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం

ఎల్బీనగర్, మార్చి 22: ఎల్బీనగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బి.శంకర్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా అరుణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా వేణు, జ్యోతి, బాసు, సుమంత్, రమేశ్, సహాయ కార్యదర్శులుగా శివ, నవీన్, శ్రీకాంత్ తదితరులు ఎన్నికయ్యారు.

ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గ సభ్యులు

సీఎంను కలిసిన శ్రీకాంత్‌యాదవ్

జవహర్‌నగర్, మార్చి 22: జవహర్‌నగర్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ జనాభాకు అనుగుణంగా 100పడకల హాస్పిటల్‌ను కేటాయించాలని, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులు జవహర్‌నగర్‌లో ఉన్నారని, సరైన క్రీడా మైదానాలు లేకపోవడంతో ఆటలకు దూరమవుతున్నారని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, జీవో 58, 59 జవహర్‌నగర్‌లో పూర్తిస్థాయిలో అమలు కాలేదని, పేద ప్రజలు 59జీవో కింద అధిక రుసుం చెల్లించలేకపోయారని, మరోసారి జీవో 58, 59 అమలు చేసి పేదలకు యాజమాన్యపు హక్కులు కల్పించాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం

రామంతాపూర్,మార్చి 22 : కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి సారి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో పార్టీ నియమించిన ఎంపీ అభ్యర్థి విజయానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఎంపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే

సికింద్రాబాద్,మార్చి22:కుష్టు వ్యాధి నివారణ కోసం ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చిన్నారులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై చంద్రశేఖర్

నేరేడ్‌మెట్, మార్చి 22: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నేరేడ్‌మెట్ ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఆర్ డీజీ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి చట్టాలపై అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ స్టేషన్ రికార్డులు, ఆయుధాలు, లాకప్ గది గురించి , పోలీసు శాఖకు సంబంధించి పరికరాలు, బాంబ్‌స్క్వాడ్, కమ్యూనికేషన్ పరికరాలు సంబంధించిన వివరాలపై చిన్నారులకు అవగాహన చేశారు. నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, ఆయుధాల వాడకం, ఆత్మరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం

థీమ్ పార్కు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తదితరులు

హయత్‌నగర్, మార్చి 22: నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో అభివృద్ధియే ప్రధాన లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్-3లో రూ.కోటి 25 లక్షల వ్యయంతో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్కు పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దాదాపు ఎకరం విస్తీర్ణంలో అద్భుతమైన థీమ్ పార్కు నిర్మాణం జరుగుతుందని, దాంట్లో అద్భుతమైన బుద్ధుడి విగ్రహం, యోగా చేసుకోవడానికి స్థలం, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే పార్కు, వాకింగ్ ట్రాక్, మూత్రశాలలు, అద్భుతమైన గార్డెన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇప్పటికీ 90శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనంతుల రాజిరెడ్డి, రవి ముదిరాజ్, రాఘవేంద్రరావు, పోగుల రాంబాబు, నాగరాజు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో పట్నం ప్రత్యేక పూజలు

చంపాపేట, మార్చి 22: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, వికారాబాద్ జడ్పీచైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి దంపతులు శుక్రవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, నాయకులు నోముల రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

మల్కాజిగిరి, మార్చి 22: అనుమానాస్పదస్థితిలో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎంహెచ్ఆర్ కాలనీకి చెందిన మధుసూదన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తుంటాడు. అతడి భార్య కవితారెడ్డి(28), సికింద్రాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేస్తుంది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబానికి సంబంధించిన గొడవలు జరుగుతున్నాయి. కవితారెడ్డి మానసికంగా ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ మార్చురికి తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

మల్కాజిగిరి, మార్చి 22: వృద్ధుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. శారదానగర్‌లో వృద్ధుడు తీవ్రగాయాలతో ఉన్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. వారు అక్కడకు వెళ్లి వృద్ధుడిని చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించాడు. అతడు కరీంనగర్‌కు చెందిన దేవరాజ్(65)గా గుర్తించారు. మృత దేహాన్ని గాంధీ దవాఖాన మార్చురిలో భద్రపరిచారు. అతడికి సంబంధించిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

పోషకాహారం తీసుకోవాలి

కీసర, మార్చి 22: కీసరలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ, పక్వాడా కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం కీసరలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సీపీడీఓ ఉదయశ్రీ ఆధ్వర్యంలో బాలింతలకు సీమంత కార్యక్రమాలను నిర్వహించి శాలువాలతో సత్కరించారు. చిన్నారి విద్యార్థులకు, బాలింతలకు పోషణ ఆహారం మీద చక్కగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యశోద, అంజమ్మ, ఏఎన్ఎం రాణి, ఆశవర్కర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గోపాలన్‌కు నివాళి

ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం నాయకుడు ఏకే గోపాలన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, సభ్యులు శ్రీనివాస్, నాయకులు గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, శోభ, గౌసియా, లక్ష్మయ్య, పీబీ.చారి, వెంకటేశ్వర్‌రావు, ఉన్నికృష్ణ, శ్రీనివాస్ తదితరులు.

–చర్లపల్లి, మార్చి 22 :

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్, మార్చి 22 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ కథనం ప్రకారం.. షాపూర్‌నగర్‌కు చెందిన ఆశీష్(28) శుక్రవారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై గండి మైసమ్మ నుంచి మేడ్చల్ వైపు వస్తున్నాడు. మార్గమధ్యలోని గౌడ వెళ్లి చౌరస్తా వద్దకు చేరుకున్నాడు. అదే సమయంలో మేడ్చల్ వైపు నుంచి వస్తున్న డీసీఎం ఆటోను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆశీష్ బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు వివరించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఎల్బీనగర్: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్, కర్మన్‌ఘాట్ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ చేగోని అశోక్ గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.